# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
సెప్టెంబరు 22, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 4 వెల 4/-










సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించనున్న వనభోజనాల కోసం, పదుల సంఖ్యలో మేకలను కోసి విందు భోజనాలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యాలు

# ప్రలోభాల పర్వం..!

## నోటిఫికేషన్ రాలేదు...ఎన్నికల తేదీ ఖరారు కాలేదు కానీ రక, రకాల ప్రలోభాలతో పార్టీల ఆపరేషన్ ఆకర్ష్



వార్త మిర్రర్ ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గంలో మరో ఉప ఎన్నిక రాబోతుందన్న విషయం అందరికీ తెలుసు కానీ ఇంకా నోటిఫికేషన్ వెలువడక ముందే, ఎన్నికల తేదీ ఖరారు కాకముందే ప్రధాన పార్టీలు వివిధ రకాల ప్రలోభాలకు తెరతీశాయి. ముఖ్యంగా అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఖరారు చేయకుండానే మండలాలనికి ఇద్దరు ఎమ్మెల్యేలను ఇన్చార్జిలను నియమించి వివిధ పార్టీలకు చెందిన నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటూ వాళ్లకు వివిధ రకాల హామీలు ఇస్తూ ముందుకు వెళుతుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలను, స్థానిక ప్రజా ప్రతినిధులను గులాబీ కండువా కప్పేందుకు మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఇన్చార్జి ఎమ్మెల్యేలు ఆరాటపడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేయడమే తమ లక్ష్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార, ఆర్థిక బల వనరులను వినియోగించుకొని ఇప్పటికే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆకర్షించడంలో సక్సెస్ అయ్యారు. ప్రజలను ప్రలోభ పెట్టేందుకు ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా టీఆర్ఎస్ నాయకత్వం, ఇంటింటికి గడియారాలు పంపిణీ కార్యక్రమం పూర్తి చేసింది..ఇప్పుడు ప్రతి మండలంలో ఒకచోట వనభోజనాల పేరుతో కొత్త సాంప్రదాయానికి తెర తీశారు. ఇందులో వివిధ రకాల పసందైన వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేస్తూ, ప్రజలను తమవైపు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తుంది. గ్రూప్ తగాదాలను అధిగమించి అందర్నీ ఏకతాటిపైకి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న కృషిఏ మేరకు ఫలిస్తుందో చూడాలి. మరోవైపు కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి లే లక్ష్యంగా బిజెపి ముందుకు వెళుతూ వివిధ హెూదాలలో పనిచేస్తున్న నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటూ, పార్టీ బలోపేతానికి పావులు కదుపుతోంది . గత ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కనిబిజెపి, ప్రస్తుతం తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేరిక అనంతరం నియోజకవర్గంలో అనూహ్యంగా పుంజుకుంది. తొలిత కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేయగా, పూర్తిగా మారిపోయినట్టుగా కనిపిస్తోంది.




# టిఆర్ఎస్‌కు బిగ్ షాక్

## కోమటిరెడ్డి సమక్షంలో బీజేపీలో ముగ్గురు సర్పంచుల చేరిక

వార్త మిర్రర్ ప్రతినిధి : టిఆర్ఎస్ పార్టీకి మరొక షాక్ చౌటుప్పల్ మండలం అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల బావి సర్పంచ్ పెద్దింటి హేమలత చంద్రారెడ్డి మరియు అంకిరెడ్డిగూడెం సర్పంచ్ ముద్దం సునీత సత్తయ్య గౌడ్ లు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు.

# కొన్ని నెలల్లో 3 భారీ నిర్మాణాలు ప్రారంభం

## ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్, : హైదరాబాద్ నడిబొడ్డున భారీ భవనాలు, నిర్మాణాలను కొన్ని నెలల్లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారక రామారావు తెలిపారు. బుధవారం ట్విట్టర్‌లో నిర్మాణంలో ఉన్న సచివాలయం ఫొటోలను ట్వీట్ చేశారు. సచి వాలయం, భారీ అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నాలను సీఎం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.



# వనభోజనాలకు కర్నే ప్రభాకర్‌కు ఆహ్వానం ఉందా.?

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్‌బీ : ఈ నెల 22న నిర్వహించే వనభోజనాల మహెూత్సవ కార్యక్రమాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మండల ఇన్చార్జిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనభోజన మహెూత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మునుగోడు సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ స్వంత గ్రామంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నిర్వహించే.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామానికి చెందిన వ్యక్తికి ఆహ్వానం ఉందా, అని గ్రామస్తులు చర్చ నిమిషముగా మారింది ఆయన అభిమానులు ఆయన వర్గీయులు రేపు జరిగే వనభోజనాలకు ఆయనకు పిలుపు ఉందా లేదా అని అయోమయంలో ఉన్నారు.వన భోజన ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని సోమవారం రోజున ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ కి సమాచారం లేకుండా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకున్నారు. కర్నే ప్రభాకర్ ఒకవేళ పిలుపు వస్తే వర్గీలంతా మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా నిర్వహించే కార్యక్రమాన్ని వనభోజనాలను విజయవంతంగా వర్గీయులుగా టి ఆర్ ఎస్ పార్టీని నమ్ముకుని కార్యకర్తలారా పాల్గొని విజయవంతం చేయవచ్చని అంటున్నారు.పిలుపు లేకపోవటంతో ఆయా వర్గాలలో రేపు జరిగే ఉప ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు జరుగుతాయని ఆయన వర్గీయులు ఎటువైపు మద్దతుకు సహకరిస్తారని పార్టీ కార్యకర్తలుగా కొందరి మాటల్లో అంటున్నారు. 22న ఆయన పిలిచే అవకాశం ఉందా అని ఎదురు చూడాలని గ్రామస్తులు గుసగుస.

# విద్వేషంపై మౌనమేల.. సుప్రీంకోర్టు సీరియస్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విద్వేష ప్రచారం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మౌనసాక్షిగా ఉండిపోవడం ఏమిటని సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. లా కమిషన్ సిఫారసు మేరకు ఈ అంశంపై చట్టాన్ని తెచ్చే ఆలోచన ఉన్నదా? అని ప్రశ్నించింది. పెచ్చరిల్లి పోతున్న విద్వేష ప్రచారాన్ని నివారించాలని దాఖలైన పలు పిటిషన్లపై జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్ రాయ్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రచారాన్ని నియంత్రించేందుకు సంస్థాపరమైన యంత్రాంగం అవసరమని స్పష్టం చేసింది. తమ కార్యక్రమాలు విద్వేష ఉపన్యాసాల ఘోషగా దిగజారకుండా చూసుకోవడంలో టీవీ యాంకర్ల పాత్ర కీలకమని పేర్కొన్నది. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలోని అంశాలు చాలావరకు అనియంత్రితంగానే ఉన్నాయని అభిప్రాయపడింది. టీవీలో విద్వేష ప్రచారం జరగకుండా చూడాల్సిన బాధ్యత యాంకర్లదేనని నొక్కిచెప్పింది. 'గాలిలోకి విద్వేషాన్ని ఎక్కించడం తగదని' హితవు చెప్పింది. 'మెయిన్‌స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియాలో ఈ విద్వేష ప్రసంగాలపై ఎటువంటి నియంత్రణా లేదు.







# జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నీ కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ ని కలిసిన మాదాయపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు కలిసి మా గ్రామంలోని ముదిరాజ్ సంఘం బిల్డింగ్ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది వెంబడే స్పందించిన జెడ్పిటిసి గతంలోనే మీ ముదిరాజ్ సంఘం బిల్డింగ్ కోసం నా ట్రస్ట్ ద్వారా గతంలోనే రెండు లక్షల రూపాయలు సహాయం చేశాను ఇప్పుడు మరో లక్ష రూపాయలు సహాయం చేస్తాను అని నాయకులకు మాట ఇచ్చిన జడ్పిటిసి ఈ కార్యక్రమంలో నాయకులు భయ్యా ఇస్తారీ , మది గట్లయాదయ్య, శీలం శ్రీను, (ఢిల్లీ)గుల్ల సుధాకర్, భయ్యా గౌరయ్య, తుపాకుల జంగమ్మ, బుషమోని చంద్రమౌళి, శీలం రవి, శానమోని బాల్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వేల్జాల గ్రామపంచాయతీ పరిధిలోని ఇశ్రాయపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 27 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన1) రాసులపల్లి ప్రసన్న 2) రాసులపల్లి శంకరయ్య 3) బరిగల వెంకటయ్య ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ,సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన రా సులపల్లి ప్రసన్న , రాసులపల్లి శంకరయ్య, బరిగల వెంకటయ్య, కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ నాయకులు ఆర్ రాజు వీ రాజు తదితరులు పాల్గొన్నారు

# గోకుల్ ప్లాట్స్ లో గోసలు..
# తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసిన రవి కుమార్ యాదవ్

### మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ లో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కొంతమందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ సమస్యలపై పర్యటించడం జరిగింది.. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 78 లో దాదాపు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో 50 వేల మంది జనాభా తో ఉంటున్న గోకుల్ ప్లాట్స్ లో కనీస మౌలిక వసతులు లేకుండా చిన్నా భిన్నంగా అధ్వాన మైన రోడ్లతో, పొంగి పొర్లుతున్న డ్రైనేజీ లతో తయారయిందని ఎద్దేవా చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల కోరిక మేరకు ఐదు పార్కులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరిగింది కానీ నేటి ప్రభుత్వం లో కొందరు టిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్కును కబ్జాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు . గత ప్రభుత్వంలో ఇక్కడ బోర్ల వేయించి పైప్లైన్ ద్వారా వాటర్ సరఫరా చేయడం జరిగింది ఓపెన్ నానాలు, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్స్, బిటి రోడ్డు, పార్కుల కాంపౌండ్ వాల్, రేషన్ షాప్, చదువుకునే విద్యార్థులకు విశాలమైన పాఠశాల భవనము ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. విశ్వనగరం అని చెప్పుకునే మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ హైదరాబాద్ సిటీ ని విషాదకరంగా మారుస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన జిహెచ్ఎంసి ఎలక్షన్స్ లో ఓట్ల కోసం గోకుల్ ప్లాట్స్ లోని భవనాలను రెగ్యులరైజ్ చేస్తామని ఓట్లు దండుకున్న ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చెయ్యకపోగా కనీసం ఇంటికి మీటర్ ఇవ్వలేని దుస్థితిలో ఉన్నదని పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాచారి, హరికృష్ణ, కొండయ్య, సోను యాదవ్, సత్యనారాయణ, నాగరాజు, నరేష్, భగవాన్, రఘు శ్రీనివాస్ యాదవ్ ,గోవర్ధన్ రెడ్డి, అశోక్, రవి మోహన్ రజినీకాంత్, కోటేశ్వరరావు, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# నియంతృత్వ కుటుంబ పాలన విముక్తి కోసం బిజెపిని ఆదరిస్తున్న జనం

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గారి నివాసంలో గుండాల మండలం అంబాల గ్రామస్తులు 50 మంది పైగా బిజెపిలో చేరారు బూడిద బిక్షమయ్యగౌడ్ బిజెపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ నియంత్రిత కుటుంబ పాలన విముక్తి కోసమే ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అన్నారు రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# టిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో అందరూ పాల్గొనాలి

### టిఆర్ఎస్ నేత నీళ్ల లింగస్వామి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండల టిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యులతో వనభోజనాలకు రావాలని ఆటపాటలతో ఆనందంగా గడపాలని అన్నారు ఈ కార్యక్రమానికి మంత్రి జగదీశ్వర్ రెడ్డి గాదరి కిషోర్ కుమార్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మునుగోడు ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నారాయణపూర్ మండల ప్రజా ప్రతినిధులు వనభోజన కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు.

# టిపీసీసీ డెలిగేట్ గా ఎన్నికైన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : పీసీసీ మెంబర్ గా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య ని నియమించారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య గారిని పీసీసీ మెంబర్ గా నియమించినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర స్టార్ క్యాంపెనర్,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్యం ఠాగూర్ కి, ఏఐసీసీ కార్యదర్శి బోసురాజుగారికి,యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ రెడ్డి కి,మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసారు.రానున్న రోజుల్లో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం పక్క అని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉంటానని, ప్రజల సమస్యల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి తోర్పడుతునని తెలియజేసారు.ఈ సందర్భంలోనే ఈరోజు హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల రెడ్ రోజ్ పాలస్ లో జరిగిన నూతన పిసిసి ప్రతినిధుల సమావేశానికి హాజరైన ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల అయిలయ్య

# మున్సిపల్ సమావేశం నిర్వహించండి మహా ప్రభో



9 నెలల గడిచిన మున్సిపల్ సమావేశం పెట్టడం లేదు. చైర్పర్సన్కు కమీషనర్కు సమావేశాలు పెట్టండి అనీ ఎన్ని సార్లు చెప్పిన పెట్టడం లేదు. వార్డుల్లో పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే.... ప్రజలకి సమాధానం చెప్పలేకపోతున్నామని నిధులను పక్కదారి పట్టించడానికి సమావేశాలు నిర్వహించట్లేదని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు. వార్డుల్లో పడకేసిన పారిశుధ్యం. కౌన్సిల్ సమావేశం తీర్మానాలు లేకుండా ముందస్తు పనుల అనుమతి పేరు తో కోట్లాది రూపాయలు గోల్ మాల్. మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న స్థలాల్లో హద్దు రాళ్ళని తొలగించాలి...కుంట లల్లో రీజి స్ట్రేషన్ లు చేసిన వాటిని రద్దు చేయాలి. మున్సిపాలిటీ లే అవుట్ లకు వచ్చే 10% భూమి ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై ప్రజా ఆస్తులని తిమింగలాల మింగేస్తున్నారు వాటిని వెంటనే వారి నుండి కాపాడాలి. మున్సిపల్ సమావేశం తక్షణమే నిర్వహించాలని మున్సిపల్ ద్వారం ముందు బైటాయించి ఆందోళన చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ సమావేశం నిర్వహించక తొమ్మిది నెలలు గడిచిన ఇంత వరకు మున్సిపాలిటీ సమావేశం నిర్వహించ లేదని తక్షణమే మున్సిపాలిటీ సమావేశం నిర్వహించాలని మున్సిపాలిటీ కార్యాలయం ముఖ ద్వారం ముందు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి,రాజా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ చివరి సమావేశం 2021 డిసెంబర్ 31 న నిర్వహించారని,తొమ్మిది నెలలు గడిచినాఇంత వరకు మున్సిపాలిటీ సమావేశం నిర్వహించలేదన్నారు.. పలుమార్లు ఛైర్పర్సన్,కమీషనర్ ల దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికీ నియంత పోకడలకు పోయి సమావేశంలి నిర్వహించకపోతో వార్డుల్లో సమస్యలు తిష్ట వేశయని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదనీ అన్నారు..మున్సిపాల్టీ లో సమావేశాలు నిర్వహించకుండా ముందస్తు అనుమతుల పేరు తో ఇష్ట%శీ% వచ్చినట్లు పనులు చేసినట్లు రికార్డులు రాసుకొని కోట్లాది రూపాయలు గోల్ మాల్ చేశారని ఆరోపించారు..పట్టణ ప్రగతి పేరు తో ప్రతి నెల 32 లక్షలు వస్తున్నాయని ఏ పనులు చేయకుండా నే డబ్బులు డ్రా చేస్తున్నారని ఆరోపించారు .మున్సిపాల్టీ లో మున్సిపాలిటీ లే అవుట్ భూములు కొందరు కాజేశారని ఆ భూములు ఆక్రమించి అమ్ముకున్న. వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకొని మున్సిపాలిటీ భూముల్ని కాపాడాలని కోరారు..పట్టణం లో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా రియల్ వ్యాపారులు ఇష్టానుసారంగా భూములు విక్రయాలు కుంట లల్లో చేసి అమ్మి మున్సిపాలిటీ ఆదాయం కు గండి కొట్టుతున్నారనీ మున్సిపాల్టీ అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన ఆ భూములు రిజిస్ట్రేషన్ లు రద్దు చేయించి ఆ ప్లాట్ లలో ఉన్న హద్దు ల రాళ్ళని తొలగించాలని డిమాండ్ చేశారు



### కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ ఆధ్వర్యంలో పైప్ లైన్స్ ప్రారంభం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్లు మున్సిపల్ 6 వార్డు సాయినగర్ కాలనీలో హెచ్ డి పి ఎఫ్ వాటర్ పైపులైన్ పనులను కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ ప్రారంభించడం జరిగింది. 15వ ఫైనాన్స్ 3 లక్షల నిధులతో దాదాపు 180 మీటర్ల వరకు ఈ పనులను చెప్పటారు. మున్సిపల్ ఛైర్మెన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మెన్ దుర్గయ్య,మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్,కోప్షన్ సభ్యులు శ్రీధర్,యాదమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు




### బిసి బాలుర వసతి గృహం సందర్శించిన బిసి విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నేటికీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోతున్నారని అస్వస్థకు గురవుతున్నారని ఇది తెలంగాణ ప్రభుత్వ వైఫల్యం అని అన్నారు ప్రభుత్వం విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యా సంవత్సరం మూడు నెలలు గడుస్తున్న విద్యార్థులకు పుస్తకాలు బట్టలు నోటుబుక్కులు అందరికీ అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. భోజనంలో పురుగుల బియ్యం సాంబార్లో బొద్దింకలు ఉన్న అధికారులు చూసి చూడనట్లు ఉండడం విద్యార్థులకు అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పోస్టికంగా ఆహారం ఉండేలా చూడాలని విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రాజశేఖర్ పి సాయి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# పెద్ద అంబర్ పేట్ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం

### పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రసమల్ల శ్రీదేవి



హయత్ నగర్ వార్త మిర్రర్ : తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 4 ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్లో జరుగు సభకు పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు ప్రజలు హాజరుకావాలని కోరారు . సభకు ముఖ్య అతిథిగా. సాధ్వి నిరంజన్ జ్యోతి. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి విచ్చేయుచున్నారు. నియంతృత కుటుంబ పాలన విముక్తి కోసం పాదయాత్ర చేపట్టిన బండి సంజయ్ కు మద్దతుగా ప్రజలంతా కలిసి రావాలని కోరారు



### పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం చల్లంపల్లి గ్రామ బలరామ్ యాదవ్ గారు అనారోగ్యంతో పరోపదించారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



### జ్ఞాన రతాన్ని ప్రారంభించిన మంద జగన్నాథ్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం మహానీయుల ఆశయాల సాధనకై అంబేద్కర్,పూలే జ్ఞాన జాతర రతాన్ని జండా ఊపి ప్రారంభించిన ఢిల్లీ లో అధికార ప్రతినిధి మంద జగన్నాథ్ గారు, తెరాస పార్టీ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి వెల్దండ మండలం మహానీయుల ఆశయాల సాధనకై అంబేద్కర్,పూలే జ్ఞాన జాతర రతాన్ని జండా ఊపి ప్రారంభించిన ఢిల్లీ లో అధికార ప్రతినిధి మంద జగన్నాథ్ . తెరాస పార్టీ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో అంబేద్కర్ పూలే జాతర కమిటీ సభ్యులు, వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు




## హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం రెండు నిండు ప్రాణాలు బలి

హస్తినాపురం: సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్ పంచాయతీరాజ్ కాలనీలోని శ్రీ నిత్య హాస్పిటల్ లో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రెండు నిండు ప్రాణాలు బలి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన విజయ 30 భర్త బుచ్చయ్య భార్య ప్రసవం కోసం శ్రీ నిత్య హాస్పిటల్ కి రావడం జరిగింది డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రెండు ప్రాణాలు పోయిన దానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని దీనికి స్థానిక కార్పొరేటర్ సెటిల్మెంట్ చేయడం జరిగింది ప్రాణం ఖరీదు 15 లక్షల హాస్పిటల్ సీజ్ చేసే వరకు ఊరుకోము అని హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడాల రాజశేఖర్ గౌడ్ అన్నారు సాయికుమార్ సూర్యవంశం డి ఎంహెచ్ఓ ఆఫీస్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఇలాంటి ఆస్పత్రులు పైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని పబ్లిక్ హెల్త్ విక్టిమ్స్ ఫోరమ్ అధ్యక్షుడు జగన్ కోరారుఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు



## ఉత్తమ విద్యావంతులైన పౌరులను అందించినప్పుడే సమాజం అత్యున్నత స్థితిలో ఉంటుంది

### ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపిపి మూడవతు పార్వతికొండానాయక్

సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : మఠంపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను బుధవారం ఎంపిపి మూడవతు పార్వతికొండానాయక్ జెడ్పీటీసీ బాణోతు జగన్ నాయక్ ఎంపిడిఓ జానికి రాములు, ఎంఇఓ చత్రు నాయక్ తోటి ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా ఘనంగా శాలువాలతో సత్కరించి మెమోరందాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న తరాలకు ఉత్తమ విద్యావంతులైన పౌరులను అందించినప్పుడే సమాజం అత్యున్నత స్థితిలో ఉంటుందని ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని పిల్లలకు పంచి వారిని గురువును మించిన శిష్యులుగా తయారు చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంలో తండకు చెందిన రోడ్డు ప్రమాద బాధితున్నీ పరామర్శించి,10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాడ్గుల మండలం కూబ్య తాండ కు చెందిన నేనావత్ దీప్ల నాయక్ కు ఆటో ఆక్సిడెంట్ లో కాలు విరిగింది. ఈ విషయం తెలుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అతనికి పరామర్శించి,10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లక్ష్మిబాయి, నరేందర్, ఉప సర్పంచ్ కూబ్య నాయక్,మాజీ సర్పంచ్ భాష్య నాయక్, సుమన్ నాయక్,రూప్ల నాయక్, బావోజీ, రఘు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ డెలిగేట్ సభ్యులుగా డాక్టర్ రవినాయక్



దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్: గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ కొత్త పీసీసీ ప్రతి నిధుల సమావేశం బుధవారం నాడు నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ డెలిగేట్) సభ్యులుగా దేవరకొండ నియోజకవర్గ (ఉస్మానియా ముద్దు బిడ్డ) డాక్టర్ రవినాయక్ నియామకమయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపీ, మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు... పీసీసీ డెలిగేట్ సభ్యునిగా ఎంపిక చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మణిక్యం ఠాగూర్ కి, పిసిసి అధ్యక్షులు రేవంత్కి, ఎంపీమాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన చందుపట్ల సత్యపాల్‌రెడ్డి

రేగొండ వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ నీరటి రంజిత్ రేఖ ల కుమార్తె పుట్టినరోజు వేడుకలకు బిజేపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.చిన్నారికి బంగారు భవిష్యత్ కలగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భూత్ అధ్యక్షుడు పెరబోయిన భాస్కర్,గ్రామ వర్డ్ సభ్యుడు మామిడిశెట్టి రమణ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

### రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శ్రీనివాసులు



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇండ్లు ఇళ్ల స్థలాల సమస్యల మీద సర్వే నిర్వహించారు గ్రామంలో అనేకమంది ప్రజలు సొంత ఇల్లు లేక మరియు కూలిపోతున్న ఇంటిలో బిక్కు బిక్కు మంటు కాలం ఎల్లా తీస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శ్రీనివాసులు అన్నారు,మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి డబుల్ బెడ్ రూములు కట్టిస్తామని ఖాళీ ఇంటి స్థలం ఉన్నవారికి ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటివరకు కూడా అమలు చేయలేదు వెంటనే పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సొంత సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు.ఈ సమస్యల పైన జరిగే కలెక్టరేట్ ధర్నాకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశ బోయిన నరసింహ,నాతి వెంకటరామయ్య, ఆరూరి శంభాయ, ఎల్లంల బసవయ్య, పంది యశోద,లింగస్వామి, విగ్నేష్,శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

### ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా యుపిఎస్ శ్రీనివాసపురం పాఠశాలను ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి విషయ నిపుణ రిసోర్స్ పర్సన్ ముక్కా సోమశేఖర్ సిఆర్పి రమేష్ లు సందర్శించి వారుపిల్లలకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల సామర్థ్యాల పట్ల తరగతి వారి ప్లాన్లపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థికి కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల, రికార్డులు పరంగా, విద్యార్థుల హాజరు పట్ల,సంతృప్తి వ్యక్తం చేసారు. పాఠశాల పట్ల గ్రామస్తుల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుల గోవింద్, రామ్మూర్తి, రవి కిషోర్, మాస్టర్ వేణు ఉన్నారు.

## నూతన డిగ్రీ కళాశాలను ప్రారంభించిన ఎంపీ పోతుగంటి రాములు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : నాగర్ కర్నూల్ పట్టణం లో డిగ్రీ కళాశాలలో బిసి స్టడీ సర్కిల్ ప్రారంభించిన నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మరియు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,అడిషనల్ కలెక్టర్ మను చౌదరి నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బీసీ స్టడీ సర్కిళ్లు కేవలం పోటీ పరీక్షల శిక్షణా కేంద్రాలుగానే కాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధిని అందించే భరోసా కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిళ్ల ద్వారా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల వివరాలు సహా యువత చదువుకు తగ్గ ఉద్యోగ ఉపాధి సమాచారాన్ని, గైడెన్స్ ను అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఎంపీ రాములు గారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన గారు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## రెండు తరాల వారధి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ



మిర్యాలగూడ వార్త మిర్రర్ 21 : స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాటయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు ఎల్ఐసి ఆఫీస్ వద్ద గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ రెండు తరాల ఉద్యమాలకు దిక్సూచి లాంటి వారని తెలంగాణ ఆశయ సాధన తన లక్ష్యంగా తెలంగాణ కోసం పరితపించిన మహా నాయకుడు అని అన్నారు. బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి, బి ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాడీ రాజు వివిధ సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస, చిలుకూరి బాలు, టిఆర్ఎస్వి నాయకులు షోయబ్, పద్మశాలి సంఘం సభ్యులు వెంకటేశం, మారం శ్రీనివాస్, పాండు, చిలుకూరి శ్యామ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి

### కోదండపురం గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శం::ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



పీ.ఏ.పల్లి సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందుతున్నాయి అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పిఏపల్లి మండలం కోదండపురం గ్రామంలో "మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.అంతకు ముందు కోదండపురం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోదండపురం గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన తెలిపారు. రైతు బంధు,రైతు బీమా రైతులకు భరోసా కల్పిస్తుంది అని ఆయన అన్నారు. ఆసరా పథకంతో వృద్ధులకు,వికలాంగులకు ఆత్మగౌరవం పెంచడం జరిగింది అని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వంగల ప్రతాప్ రెడ్డి,మాధవరం సునీతజనార్ధన్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,జడ్పీటీసీ కేతవత్ బాలు,పిఏసీఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,స్థానిక సర్పంచ్ మైనం రాణి వెంకటయ్య,ఎంపీటీసీ మైనం సంధ్య జనయ్య,రైతు బంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, ఉజ్జిని విద్యాసాగర్ రావు, టివిఎన్ రెడ్డి,అర్వపల్లి నర్సింహ,యసాని రాజవర్ధన్ రెడ్డి,సిరసనవడా శ్రీను,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత కొండా లక్ష్మణ్ బాబూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత్త బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి తో ఆ రంగం అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఎన్నో పదవులు అధిరోహించి తెలంగాణ ఆశయ సాధన కోసం పదవులనే పక్కన పెట్టిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహ చారి. బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప బీసీ సంక్షేమ సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు కోలపాటివెంకటేశ్వర్ రావు గారు ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ ఉదారి యాదగిరి ముషం సత్యనారాయణ నామ చంద్రశేఖర్ కొండా బాలు పిండిప్రోలు కోటేశ్వరావు శెట్టి శ్రీనివాస్ జక్కుల వెంకటేశ్వర్లు ఓరుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలకు సిసి రోడ్లు వేపిస్తున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : కల్వకుర్తి నియోజకవర్గం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి హామీ మేరకు కళ్యాణ వాగుతాండలో వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు సిసి రోడ్డు వేయడం జరిగింది కావున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ గారికి మా తండావాసులు తరఫున ప్రత్యేక ధన్యవాదములు. శంకర్ నాయక్. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు. లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు. నర్సింగ్ నాయక్. కిమయ నాయక్. వెంకట్రాం నాయక్ దొలియా నాయక్. పుణ్య నాయక్. మస్రు. నీలాబాయి తండా పెద్దలు పాల్గొన్నారు



## ఇద్దంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలం వద్ద బుధవారం విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు. ఎద్దు మేతకు వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కు తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు యజమాని నూతనగంటి రఘు తెలిపారు. రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## గ్రామ అభివృద్ధికై కలెక్టరుకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్



రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి గ్రామ అభివృద్ధి పనులకై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అడిషనల్ కలెక్టర్ లకు వినతి పత్రం అందజేసినట్లు గ్రామ సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ పైప్లైన్ పూర్తి కాకుండా ఉందని గ్రామంలోని మట్టి రోడ్లు ఉండడంతో వర్షం కాలంలో గుంతలు ఏర్పడి బురదగా మారడం కారణంగా స్కూల్ కి వెళ్లే పిల్లలు వ్యవసాయ పనులకు వెళ్లే వారికి తీగ ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన స్మశాన వాటికలో బోరు సదుపాయం కొరకు విద్యుత్ మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీకి వచ్చే గ్రాంట్ కరెంటు బిల్లులు సిబ్బంది జీతాలకు ట్రాక్టర్ మెయింటెనెన్స్ లకు సరిపోడం లేదని తెలియజేశారు. కావున గ్రామ అభివృద్ధికై కలెక్టర్ గ్రాంట్ నుండి ఇరవై లక్షల నిధులు మంజూరు చేయవలసిందిగా కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## సెల్ఫ్ రిపోర్ట్ మరియు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చెయించుకోవాలి

### కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేంద్ర ప్రసాద్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ సర్కిల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుత్బుల్లాపూర్ లో మొదటి సంవత్సరంలో దోస్త్ ద్వారా మొదటి విడతలో రెండవ విడతలో మరియు ముడవ విడతలో అడ్మిషన్లు పొంది సెల్ఫ్ రిపోర్ట్ చేసిన విద్యార్థులు కళాశాల లో సీటు కన్ఫర్మేషన్ మరియు సర్టిఫికెట్స్ సమర్పించడానికి చివరి తేది 22-09-2022 చివరి తేది లోగా కన్ఫర్మేషన్ చెయించుకోని మరియు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చెయించుకొని విద్యార్థులు తమ సీటు ను కోల్పోతారు. విద్యార్థులు ఈ విషయం గమనించి 22-09-2022 లోగా సెల్ఫ్ రిపోర్ట్ మరియు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చెయించుకొవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు.



## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్తా మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్. పట్టణ పద్మాశాలి సంఘము ఆంధ్వర్యంలో నిర్వహించినారు. వారియెక్క. ఆశాయలను నెరవెర్చుతామనీ. వారిపవిత్ర. ఆత్మ కుశాంతికలగలనీకోరుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో. పట్టణ. అధ్యక్షుడు పులిపాటి. నరసింహ రావు. ప్రధాన కార్యదర్శి. గుగ్గిళ్ళ. సీతారాములు. కోశాధికారి. దామెర్ల. రాంమూర్తి. కొండా బాలకృష్ణ. కొండా రాజేంద్రప్రసాద్. ఉదారిసధాకర్. ఉదారి. లక్ష్మీ నారాయణ. సంగుశ్రీను. పిండిపోలు కోటేశ్వరావు. జెల్లాబుచ్చయ్య. మామిడి వెంకటేశ్వర్లు. పులిపాటి. అంక్షయ్. పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత కొండా లక్ష్మణ్ బాబూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత్త బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి తో ఆ రంగం అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఎన్నో పదవులు అధిరోహించి తెలంగాణ ఆశయ సాధన కోసం పదవులనే పక్కన పెట్టిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహ చారి. బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప బీసీ సంక్షేమ సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు కోలపాటివెంకటేశ్వర్ రావు గారు ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు లీగల్ అడ్వైజర్ ఉదారి యాదగిరి ముషం సత్యనారాయణ నామ చంద్రశేఖర్ కొండా బాలు పిండిప్రోలు కోటేశ్వరావు శెట్టి శ్రీనివాస్ జక్కుల వెంకటేశ్వర్లు ఓరుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గం జిల్లాగా ప్రకటించాలి: చందు నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని జనసేన పార్టీ,సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఐబి కుల సంఘ నాయకులతో చర్చించి ఒక ప్రకటనలో ఆయన మాట్లాడాతు.. దేవరకొండ జిల్లాగా ప్రకటిస్తే వంద కిలోమీటర్ ఉన్న నల్గొండకు వెళ్లాల్సిన అవసరం లేదు అని అలాగే జిల్లాగా ప్రకటిస్తే.. భవిష్యత్తులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రి మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు, కలెక్టర్ మరియు ఎస్.పి వారి కార్యాలయాలు. ప్రజలకు చేరువగా, న్యాయస్థానాలు అండ్ జిల్లా కోర్టు, అన్ని ముఖ్యమైన జిల్లా కేంద్ర కార్యాలయాలు నిరంతర ఉన్నతాధికారుల పర్యవేక్షణ, వెడల్పాటి రోడ్ల నిర్మాణం ట్రాఫిక్ నియంత్రణ కొరకు ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు, ఉద్యోగ అవకాశాలు ఉచిత ఉద్యోగ శిక్షణ కేంద్రాల ఏర్పాటు, మెరుగైన మౌలిక వసతులు అండ్ అనేక విద్యా కేంద్రాలు ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీ.జీ, ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు, భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఏర్పాటు రైతులకు మేలు కలిగే అనేక ప్రయోజక కేంద్రాలు, ప్రత్యేక కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ గ్రాంట్లు, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుంది, అవినీతి నిరోధక శాఖ మరియు ఇతర శాఖల ఏర్పాట్లతో అవినీతి నిర్మూలన నిరంతరం సిసి కెమెరాల పర్యవేక్షణ, ట్రాఫిక్ అనుగుణంగా ఫ్లైఓవర్ నిర్మాణం మరియు జాతీయ రహదారులతో అనుసంధానం భవిష్యత్తులో రైల్వే జంక్షన్ అన్ని ప్రధాన రైలు ఆగుట, రాజకీయంగా ఎంపి స్థానం మంత్రులుగా అవకాశాలు, ప్రజలకు చేరువగా ప్రభుత్వం సేవలు నాణ్యమైన ఉచిత విద్య వైద్యం, ఇంకా మరెన్నో ప్రయోజనాలు పొందవచ్చును చారిత్రక నేపథ్యం కలిగిన దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ నియోజకవర్గ కుల సంఘ నాయకులు నియోజకవర్గంలోని దేవరకొండ, చింతపల్లి, పీఏపల్లి, చందంపేట, డిండి, కొండమల్లేపల్లి, నేరడుగొమ్ము,అచ్చంపేటలోని సిద్ధాపురం, కల్వకుర్తిలోని వంగూరు, చారగొండ, సాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాలను కలుపుతూ జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో మరికొన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేయబోయే క్రమంలో దేవరకొండకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాట్రావత్ రాజు నాయక్, ఆర్టిఏ కోర్ర కిషన్ నాయక్ రవి నాయక్, శ్రీను జనసేన పార్టి? లంబాడి కుల సంఘ నాయకులుతదితరులు పాల్గొన్నారు

# దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నది



దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా గట్టు నేమిలిపూర్,ఘణపురం, మాదపురం గ్రామాలలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు,సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, పిఏసీఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, సర్పంచులు తోటకురి పావనిపరమేష్,రమావత్ పద్మజగన్,వెంకటేష్,ఎంపీటీసీ మైనం సంధ్య జనయ్య,రేటినేని ముత్యపు రెడ్డి,మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ,సిరసనవడా శ్రీను,ఎర్ర యాదగిరి, శీలం శేఖర్ రెడ్డి,బోయ సుధాకర్ రెడ్డి,గురవయ్య,బోడ్డుపల్లి కృష్ణ,కర్ణయ్య,దేపావత్ నరేందర్,బోడ్డుపల్లి మహేందర్,అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన పిసిసి సభ్యులుగా బాలు నాయక్, కిషన్ నాయక్, జగన్ లాల్ నాయక్, జాలే నరసింహారెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్: హైదరాబాద్ నాంపల్లి రెడ్ రోజ్ గార్డెన్స్ లో నూతన పిసిసి సభ్యుల సమావేశం జరిగింది. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ నీ నియమించాలన్న తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ తీర్మానాన్ని కొత్తగా నియమితులైన పిసిసి మెంబర్లు కరతాళధ్వనులతో జై రాహుల్ గాంధీ నినాదాలతో దిక్కులు పెక్కటిల్లెట్టుగా నినాదాలు చేస్తూ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో నూతన పీసీసీ సభ్యులు గా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ లాల్ నాయక్, ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్ కిషన్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి నూతనంగా ఎన్నికవడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, నియమించబడ్డ పిసిసి మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం జిల్లా సభలను విజయవంతం చేయాలి

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్: దేవరకొండ సీఐటీయూ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రైతు సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈనెల మిర్యాలగూడలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారం మద్దతు ధరను ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.



## చిరుధాన్యాలలో ఎక్కువ పోషక విలువలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలో కీతవారిగూడెం తక్కువ ఖర్చు గల చిరుధాన్యాలలో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ కీత జ్యోతిరామారావు అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1 లో పోషణ అభియాన్ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సర్పంచ్ కీత జ్యోతిరామారావు మాట్లాడుతూ చిన్న పిల్లలతోపాటు బాలింతలు, గర్భిణీలు ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దానివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగటమే కాక పలు రకాల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. పిల్లల వయసు, ఎత్తు, బరువు, పెరుగుదల వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ మున్నీసా బేగం, కార్యదర్శి ధన మూర్తి, అంగన్వాడి టీచర్ బత్తిని సైదమ్మ, ఆయా కోదాటి భారతి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 23న గ్రంథాలయం ప్రారంభోత్సవం

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సభాధ్యక్షులుగా సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. పుర ప్రముఖులు, పుస్తక ప్రియులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## పుట్టువెంట్రుకల మహోత్సవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి: హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయిని గూడెం కు చెందిన 28 వ వార్డ్ కౌన్సిలర్ గంగరాజు కూతురు పుట్టువెంట్రుకల మహోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు



## ఆడపడుచులకు సీఎం కేసీఆర్ కానుక , బతుకమ్మ చీరల పంపిణీ

### కార్యక్రమాన్ని 131 డివిజన్ వాజ్‌పాయ్‌నగర్‌లో ప్రారంభించిన తెరాస సీనియర్ లీడర్ గౌరీష్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ డివిజన్ : వాజ్ పాయ్ నగర్ లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి న సందర్భంగా తెరాస సీనియర్ లీడర్ గౌరీష్ మాట్లాడుతూ . ఆడబిడ్డల సంతోషం కోసం సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీకీ శ్రీకారం చుట్టారని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏడాది ఆడపడుచులకు సీఎం కేసీఆర్ చీరలను బహుకరిస్తున్నారని చెప్పారు. మహిళల సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,కిషోర్ చారి.సత్తి రెడ్డి, జిహెచ్ఎంసి సి ఓ జగదీష్. వెంకటేష్. మధుకర్. అజయ్ చారి. బాలయ్య. డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## టీపీసీసీ ప్రతినిధుల సమావేశానికి హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి నర్సారెడ్డి భూపతిరెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారి రాజ్ మోహన్ ఉన్నితన్, ఏపీఆర్ఓ రాజా భగేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీపీసీసీ ప్రతినిధుల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి నర్సారెడ్డి భూపతిరెడ్డి , ఈ సమావేశంలో %ూ×జజ% అధ్యక్షులుగా శ్రీ రాహుల్ గాంధీ నీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు



## సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరాల పంపిణీ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 సుభాష్ నగర్ డివిజన్ : బతుకమ్మ చీరాల పంపిణీ కార్యక్రమన్ని ఈ రోజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సాయిబాబా నగర్ మరియు ఆర్కె మోడల్ హై స్కూల్ సాయి బాబా నగర్ లో చీరాలను పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ స్థానిక నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ ఏర్పాట్లను బీజేపీ నేతలతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: పెద్ద అంబర్ పేట్ లో గురువారం జరగనున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారి ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ ఏర్పాట్లను బీజేపీ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావ్, చాడ సురేష్ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావ్, యాత్ర ప్రముఖ్ మనోహర్ రెడ్డి, సహ ప్రముఖ్ వీరేందర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ పోరాట యోధుడు పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి పదవ వర్ధంతి



హస్తినాపురం : సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ పోరాటయోధుడు పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 10వ వర్ధంతి సందర్బంగా హయత్ నగర్ లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలనకు రజాకార్ల అరాచకాలను ఎదురోడ్డు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కృషిచేసి తన మంత్రి పదవికి రాజీనామా చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాబుజికి దక్కిందని. ఆయన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేడం బాబురావు నేత, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, నందనవనం కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ నేత హయత్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పన్నం నరేందర్ నేత , ప్రధానకార్యదర్శి రాపల్లి విజయకుమార్ నేత, పాలారపు వెంకటేష్ నేత, పొనుగోటి శ్రీదర్ రావు , విప్పా వెంకటేశం నేత,చెరుకు జగన్నాధం నేత నివాళులర్పించారు

# కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్ కల్యాణ లక్ష్మి చెక్కులు బతుకమ్మ చీరలు ముఖ్యమంత్రి సహాయక చెక్కులు పంపిణీ

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : ఈరోజు తెలకపల్లి మండల కేంద్రంలో శివ గంగా గార్డెన్స్ లో మండలంలోని అన్నీ గ్రామల లబ్దదారులకు కొత్తగా మంజూరు అయిన ఆసరా పింఛన్ కార్డులు, కల్యాణ లక్ష్మీ చెక్కులు, బతుకమ్మ చీరలు, ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి గారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ అందిస్తాం. తెలంగాణ రాకముందు దరఖాస్తు ఇచ్చి దండం పెట్టిన గత పాలకులు పెన్షన్లు ఇచ్చిన పాపాన పోలేదు. కొత్తగా పెన్షన్ రావాలంటే మరొకరి చావు కోసం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి,స్వయం పాలనలో అర్హులైన అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని సీఎం కేసీఆర్ చెప్పారు. తెలంగాణ రాకముందు మన అందరం ఉన్నాం కానీ... అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వాలని మనస్సు నాటి పాలకులకు రాలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత స్వయం పాలనలో ఇక్కడి సమస్యలన్నీ పరిష్కారమయ్యాయి.బి వ్యవసాయం కోసం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నాం,సాగు పెట్టుబడి కోసం రైతుబంధునిస్తున్నాం. గతంలో ఎరువుల కోసం రైతన్నలు లాటి దెబ్బలు తిన్న పరిస్థితులు... కానీ స్వయం పాలనలో రైతన్నలకు ఎరువుల సమస్య లేకుండా పోయింది,రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో రైతులతో పాటు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదు. స్వయం పాలనలో అర్హులైన ప్రతి



ఒక్కరికి 2016 రూపాయల పెన్షన్ అందిస్తున్నాం.బి ఆసరా పెన్షన్లతో... అవసరాలకు ఇతరుల పై ఆధార పడకుండా లబ్ధిదారుల ఆత్మగౌరవం పెరుగుతోంది. ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమే,మీ బాగోగులు చూసే ఏకైక పార్టీ టిఆర్ఎస్ మాత్రమే. బిఅర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శం అని,మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది కళ్యాణ లక్ష్మీ అందరూ సద్వినియోగం చేసుకోవాలి, టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది కళ్యాణ లక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వం రూ. 1,00,116 వేలు ఆర్థిక సహాయం అందిస్తుంది. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది, రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి .జడ్పీ ఛైర్మన్ పద్మావతి బంగారయ్య. గ్రంధాలయశాఖ చెర్మెన్ హనుమంతరావు ఎమ్ పి పి కొమ్ము మధు జక్క రఘునందన్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, అధికారులు కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు..

# భావితరాల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మూలం

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవం భావితరాల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మూలమని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో 2022వ సంవత్సరానికిగాను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సంధర్భంగా ఉత్తమ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఆయన సన్మానం చేసి మాట్లాడారు, చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పుతూ రేపటి పౌరులుగా విద్యార్థులను, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గురుకుల విద్య దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు, విద్యార్థి, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని అన్నారు, ఉద్యమ నాయకుడిగా సీఎం కేసీఆర్ దూరదృష్టితో గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లిష్ మీడియం విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి అండగా నిలిచారని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మన ఉపాధ్యాయులు వారి వారి కుటుంబాలతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు, దేశంలో ఎక్కడా లేని విధంగా, ఎవరూ ఊహించని రీతిలో పీఆర్సీ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని ఆయన స్పష్టం చేశారు

# కిసాన్ మూర్తి మండల ఉపాధ్యక్షుడిగా నరహరి



రేగొండ వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన మొగుళ నరహరి ని కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షునిగా నియమించినట్టు మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ. తన మీద నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తానని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన రైతులకు అందేలా చూస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి , బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పొలసాని తిరుపతిరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు నూతుల నిశిధర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు , కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గన్రె డ్డి లింగ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాషా బోయిన మల్లేష్ , తూర్పాటి మల్లేష్ తదితరులు ఉన్నారు.



## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 సుభాష్ నగర్ డివిజన్ : మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా చీరాలను ఎస్సార్ నాయక్ నగర్ కమిటి హాల్ లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, మహిళలందరికి స్వయంగా చీరాలను అందించారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నవారికి ఐక్యత ఫౌండేషన్ తోడు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలే గుండె ఆపరేషన్ జరిగిన ఆమనగల్లు శ్రీనివాస కాలనీకి చెందిన పద్మ శైలజ (వయస్సు 10సం) విషయం తెలుసుకున్నా ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో 5000 వేల రూపాయలు ఆర్ధిక సహాయం వాళ్ళ అమ్మమ్మ కు అందచేయడం జరిగింది . ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం , చంద్ర శేఖర్, కానుగుల శేకర్, మరియు మొక్తాల వెంకటయ్య తట్టిపల్లీ వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అమంగల్ ఎస్ఐని సన్మానించిన తోటగిరి యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమంగల్లు ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన తోటగిరి యాదవ్ అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్. మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు. కోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## నాలుగో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం

### బిజెపి సీనియర్ నాయకులు డి నర్సింహ ముదిరాజ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగదిరిగుట్ట : తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నాలుగవ దశ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్లో జరుగు సభకు పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు ప్రజలు హాజరుకావాలని కోరారు . సభకు ముఖ్య అతిథిగా. సాధ్వి నిరంజన్ జ్యోతి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి విచ్చేయుచున్నారు. నియంతృత కుటుంబ పాలన విముక్తి కోసం పాదయాత్ర చేపట్టిన బండి సంజయ్ కు మద్దతుగా ప్రజలంతా కలిసి రావాలని కోరారు

## టిడిపికి సీనియర్ నాయకులు రాజీనామా



సంస్థాన్ నారాయణ పురం, వార్త మిర్రర్ : టిడిపి సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కుందారపు యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర్ల స్వామి బుధవారం పార్టీకి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారి రాజీనామా పత్రాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బక్కని నరసింహులు పంపించినట్లు తెలిపారు.టిడిపిలో కొందరు నాయకుల ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ మేము రాజీనామా చేసినట్లు ప్రకటించారు.స్వార్థ రాజకీయాలు చేస్తూ కార్యకర్తలను పట్టించుకోకుండా స్థానికంగా ఉండకుండా పేపర్ ప్రకటనలకే పరిమితమై పని చేసే పార్టీ కార్యకర్తలను అణగదొక్కుతూ కార్యకర్తలు ఇతర పార్టీలో చేరుటకు ప్రోత్సహిస్తూ గతంలో సర్పంచులు ఎంపీటీసీలుగా డైరెక్టర్లుగా పని చేసినటువంటి నాయకులను లెక్కచేయని మూలంగా దాదాపు అందరూ ఇతర పార్టీలోకి వెళ్లిపోయిన మండల కేంద్రంలో ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రభుత్వ పథకాలు కార్యకర్తలకు అందిస్తూ న్యాయం చేయించినటువంటి మమ్ములను రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్న కారణంగా అభిమానంతో ఉన్న టిడిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు

# ఆత్మీయ సమ్మేళనకు కర్నే ప్రభాకర్‌కు ఆహ్వానం ఉందా.?

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : నేడు నిర్వహించే వనభోజనాల మహోత్సవ కార్యక్రమాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మండల ఇన్చార్జిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనభోజన మహోత్సవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మునుగోడు నియోజకవర్గం లోని సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ స్వగ్రామంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నిర్వహించే.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామానికి చెందిన వ్యక్తికి ఆహ్వానం ఉందా, అని గ్రామస్తులు చర్చ నిమిషముగా మారింది ఆయన అభిమానులు ఆయన వర్గీయులు నేడు జరిగే వనభోజనాలకు ఆయనకు పిలుపు ఉందా లేదా అని అయోమయంలో ఉన్నారు.వన భోజన ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని సోమవారం రోజున ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ కి సమాచారం లేకుండా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకున్నారని.కర్నె ప్రభాకర్ ఒకవేళ పిలుపు వస్తే వర్గీలంతా మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా నిర్వహించే కార్యక్రమాన్ని వనభోజనాలను విజయవంతంగా వర్గీయులుగా టి ఆర్ ఎస్ పార్టీని నమ్ముకుని కార్యకర్తలాగా పాల్గొని విజయవంతం చేయవచ్చని అంటున్నారు.పిలుపు లేకపోవటంతో ఆయా వర్గాలలో రేపు జరిగే ఉప ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు జరుగుతాయని ఆయన వర్గీయులు ఎటువైపు మద్దతుకు సహకరిస్తారని పార్టీ కార్యకర్తలుగా కొందరి మాటల్లో అంటున్నారు.ఆయనకు ఆహ్వానం అందిందా లేదా అని ఎదురు చూడాలని గ్రామస్తులు గుసగుస.





## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పదో వర్ధంతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పదో వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళీలు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొల్ల శివ శంకర్, విగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు సూరపల్లి శివాజీ, వంగరి రఘు, గుర్రం వెంకటేష్, సూరపల్లి వెంకటేశం, సూరపల్లి జవహర్, దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ,సంగిశెట్టి తిరుమలేష్, మేకని యాదగిరి, సోలా పురం వెంకటేశం, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పగిడిమర్రి విష్ణు, సింగం కృష్ణ విడెం సాయి కిషోర్, వెంకటేశం,సోలా పురం నారాయణ, మేకని బిక్షపతి, సూరపల్లి శీను, సంగిశెట్టి నరేష్ , గుర్రం సత్యనారాయణ పాల్గొన్నారు



## అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి

హస్తినాపురం ,:సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ : బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ గారు ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలనీ కోరుతూ రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ అమోయ్ కుమార్ గారిని కొంగరకలాన్ లోని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.



## కల్వర్టును ఢీకొన్న కారు ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 21 : నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామ సమీపంలో కల్వర్టును ఢీకొన్న కారు ఒకరు మృతి, ముగ్గురు గాయాలు ఆస్పత్రికి తరలింపు

## ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకుని ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి సి.ఐ సైదులు



వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ : గాజులరామారం సర్కిల్ 126 డివిజన్ లో ఉచిత వైద్య శిబిరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ మరియు స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగా సి.ఐ సైదులు హాజరై వైద్య పరీక్షలు చేయుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కుల గణన చేయాలసిందే

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పాలబిందెల శ్రీనివాస్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 21 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి : బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాల భాస్కర్ రావు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జంతువులకు, పక్షులకు గణన ఉంటుంది కానీ బీసీలకు జన గణన లేకపోవడం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల మీద ఎంత చిత్తశుద్ధి ఉందొ తెలుస్తుంది అని అన్నారు. జనాభాలో సగానికి పైగా అంటే దాదాపు 56% ఉన్న బీసీల బతుకులు బాగుపడటం లేదు, అలాగే కేంద్రంలో ఇంత వరకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. నాయకులు యాదయ్య, శివ కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

### బిజెపి పరకాల నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి



పరకాల వార్త మిర్రర్ : గురుకులాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం బిజెపి పరకాల నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ఆరోపించారు. గుడెప్పాడ్ లో ని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల ను సందర్శించారు. విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలో నీటి సౌకర్యం లేకపోవడం, బాత్ రూమ్ లకు తలుపులు లేకపోవడం, బైపిసి. విద్యార్థులకు ల్యాబ్ ఏర్పాటే చేయకపోవడం, విద్యార్థులు బెంచీలు లేక కింద కూర్చువడం, విద్యా సంవత్సరం మొదలై ఐదు నెలల కావస్తున్నా పాఠ్య పుస్తకాలు అందించకపోవడం, ఒక తరగతి గది లో పరిమితి మించి విద్యార్థులను ఉంచడం వల్ల వైరల్ జ్వరాలు రావడం, మెరుగైన వైద్యం సదుపాయాలు ఏర్పాటు చేయకుండా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుంది, ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బిజెపి ఆర్టిఐ ఏసిటి జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్ కుమార్, జిల్లా మెడికల్ కన్వీనర్ కాసగాని రాజ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు,గోపనబోయిన విష్ణు, ఓబిసి మండల అధ్యక్షులు వెల్దె సదానందం, కిసాన్ మోర్చ నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్, బూత్ అధ్యక్షులు పీసాల సాంబయ్య, కోరుకొప్పుల ప్రశాంత్, బయ్య మాలగాం, పొదిల సారయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదిప్ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వేముల సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్, కాసగాని రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణకు నయా పైసా సహాయం చేయని కేంద్రం

### 8 ఏళ్లుగా ఇదే వరుస

### స్థాయిని మించి మాట్లాడొద్దని బండి సంజయ్ కి హితవు: మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గములో ఏర్పాటు కావాల్సిన ఐటీఐఆర్ ప్రాజెక్ట్ ను ఎందుకు రద్దు చేశారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీజేపీ నేత బండి సంజయ్ ను ప్రశ్నించారు . సరూర్ నగర్ డివిజన్ లో పెన్షన్ల పంపిణీ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై నిప్పులు చెరిగారు . గత 8 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ .. తెలంగాణకు నయాపైసా పని చేయలేదని , నిధులు ఇవ్వడం లేదని అన్నారు . న్యాయ బద్దంగా రావాల్సిన నిధులకు , ప్రాజెక్టులకు మొండి చేయి చూపుతూ స్వార్థం కోసం , అధికారం కోసం పాదయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు . కేంద్రం నుంచి ప్రాజెక్టులు , ఫండ్స్ తీసుకురాలేని బండి సంజయ్ కు పాదయాత్ర చేసే అర్హత లేదని , అదంతా బూటకపు యాత్ర అన్నారు సబితారెడ్డి . పాదయాత్ర కాదు మోకాళ్ల యాత్ర చేసినా బండి సంజయ్ను ప్రజలు నమ్మరని మంత్రి సబిత విమర్శించారు . 8 సంవత్సరాలలో తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏంటో చెప్పాలని అన్నారు . కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 90 వేల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ చేపట్టారన్నారు . 8 ఏళ్ల కాలంలో తాము లక్ష 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు . దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయకపోగా , ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపుతున్న ఘనత కేంద్రానిది అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు . ఏ హక్కుతో , ఎం చేసారని సంజయ్ ఈ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్నారని సబితారెడ్డి ప్రశ్నించారు . స్థాయికి మించి విమర్శలు చేయొద్దని , ముఖ్యమంత్రి కేసీఆర్ అనునిత్యం తెలంగాణ ప్రజల కోసం ఆలోచిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు . మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో 2 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నారా ? డయాలసిస్ , బోధకాలు , ఒంటరి మహిళలకు బీజేపీ ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తున్నాయా ? అని ప్రశ్నించారు . మీరు చేస్తున్నయాత్ర ప్రజల కోసం కాదు అని అందరికి తెలిసిపోయింది . అనవసరంగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే ఉరుకోబోమన్నారు . మహేశ్వరం నియోజకవర్గంలో ఐటీఐఆర్ ను రద్దు చేసి , మరో ప్రతిష్టాత్మక ఫార్మాకు ఎలాంటి సహకారం అందించటం లేదని వ్యాఖ్యానించారు . మహేశ్వరం నియోజకవర్గ తెరాస యూత్ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిన్ మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకు కార్యకర్తకు అండగా ఉంటా

### మంత్రి సబితమ్మను ప్రశ్నిస్తే అరెస్టులా?

### మున్సిపల్ కార్పొరేషన్ ను దొంగల్లా దోచుకుంటున్నారు -

### మీర్ పేట పీఎస్ లో బీజేవైఎం అధ్యక్షులు ఆర్కేను పరామర్శించిన అందెల శ్రీరాములు



బాలాపూర్, వార్త మిర్రర్ : అధికార పార్టీకి కొమ్ము కాస్తూ... కాషాయదళాన్ని అణిచి వేయాలని పోలీసులు చూస్తే అగ్గిబారాటల్లా మండిపోతారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. ఇవాళ తెల్లవారుజామున బడంగ్ పేట కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు శ్రీరాములు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఆర్కే నిర్బంధంపై సీఐ మహేందర్ రెడ్డితో మాట్లాడారు. సోషల్ మీడియాలో బీజేపీ అగ్రనేతలపై, తమ కార్యకర్తలపైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న పింకీలపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో దోచుకుతింటున్నా మంత్రి సబితా ఇంద్రారెడ్డి టీమ్ పై చర్యలు తీసుకోకుండా కేవలం బీజేపీ, బీజేవైఎం నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అందెల శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసుల తీరు మారకుంటే పోలీస్ స్టేషన్ ముందు నియోజకవర్గం స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు శ్రీరాములు అందెల. పోలీస్ స్టేషన్ లో రామకృష్ణారెడ్డిని పరామర్శించిన వారిలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, అనితా ప్రభాకర్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, పద్మ ఐలయ్య, నిమ్మల సునీతాశ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, చిత్రం శ్రీనివాస్, బ్యాంకు డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, మంత్రి మహేశ్ ముదిరాజ్, లడ్డూ, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరవింద్ రెడ్డి, బంగారి బాలు సహ బీజేవైఎం నాయకులు ఉన్నారు.

## చలమల్ల ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం

చౌటుప్పల్ వార్త మిర్రర్ : ఇచ్చిన మాటకు కట్టబడి ఉండి పేద ప్రజల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. చౌటుప్పల్ పురపాలక పరిధి లోని తంగడపల్లి గ్రామానికీ చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎండి సమ్మద్ ఇటీవల డెంగ్యూ తో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్త కు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణా రెడ్డి సహకారంతో 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఊదరి శ్యామ్,బొజ్జ బుచ్చయ్య,కేతరాజు అచ్చయ్య,గోప నారాయణ,పందుల రాజేష్,6వ వార్డ్ అధ్యక్షులు కేతరాజు జంగయ్య,15వ వార్డు అధ్యక్షులు ఊదరి సురేష్,4వ వార్డ్ అధ్యక్షులు,ఊదరి మహేష్,ఏదుల్ల అరవింద్ రెడ్డి,కేతరాజు ముత్యాలు,కర్తల చంద్రయ్య,చికూరి వెంకటేష్,గ్యార రామకృష్ణ పాల్గొన్నారు .



# లారీ డ్రైవర్స్ యూనియన్ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### తెలంగాణ రాష్ట్ర మేల్పడిన తర్వాత వ్యవస్థలో ఎంతో మార్పు వచ్చింది ఆర్థికంగా రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల జై హనుమాన్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో ఆర్థికంగా ఎదిగారని వ్యవసాయం ఎంతో లావుదాయకంగా జరుగుతుందని అలాగే భూములకు విలువ పెరిగిందని అందువల్లనే జనాలకు లారీలతో పని పడుతుందని లారీలు భవన నిర్మాణానికి వ్యవసాయ పనికి లారీలు ఎంతగానో అవసరం పడుతున్నాయని డ్రైవర్స్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఆయన అన్నారు. అలాగే లారీ డ్రైవర్ యూనియన్ సభ్యులకు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని బీసీ రుణాలు దళిత బంధు వంటి వాటికి మీ యూనియన్ కు సహాయం పడతామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డ్రైవర్ అసోసియేషన్ సభ్యులకు ఐడెంటి కార్డు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు



శాలువాలతో సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుని ప్రధాన కార్యదర్శిని సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, లారీ డ్రైవర్ల సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లారీ డ్రైవర్ యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.